# జవహర్‌నగర్‌లో భారీ వర్షాలకు గుంతలమయమైన రోడ్లు

### పట్టించుకోని అధికారులు వాహనదారుల తీవ్ర ఇక్కట్లు

**జవహర్ నగర్ సెప్టెంబర్ 18 (నినాదం) :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జవహర్ నగర్ లోని రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారాయి. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం, కనీసం స్పందించని ప్రజా ప్రతినిధుల తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు మూడు నెలల నుండి స్థానిక ప్రజలు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని వారి నిర్లక్ష్యం వల్ల పౌరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం, అందని సహాయం..**

జవహర్ నగర్ ప్రజలు రోడ్లపై ఏర్పడిన గుంతల గురించి మున్సిపల్ అధికారులకు ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని. శానిటేషన్ సిబ్బంది కూడా పట్టించుకోవడం లేదని, కనీసం







రోడ్లపై చెత్తాచెదారం తొలగించడానికి కూడా రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. అత్యవసర పనులకు ఉపయోగపడే జేసీబీ గత పది రోజులుగా రిపేర్ లో ఉందని, దానిని బాగు చేయించడానికి కూడా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఈ నిర్లక్ష్యం వల్ల వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోయి, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. గుంతల కారణంగా తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వికలాంగుల కాలనీకి దారిలో నరకం:**

చెన్నాపురం నుండి వికలాంగుల కాలనీకి వెళ్లే దారి పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. ఆ దారిలో ఉన్న గుంతల వల్ల వికలాంగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీల్ చైర్లలో వెళ్లే వారికి, మూడు చక్రాల బైకులపై ప్రయాణించే వారికి ఈ గుంతలు నరకాన్ని చూపిస్తున్నాయని, ఇటువంటి సమస్యను కమిషనర్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, పరిష్కరించాల్సిన పార్టీ నాయకులు కూడా కనీసం స్పందించకపోవడం ప్రజలకు మరింత ఆగ్రహం తెప్పిస్తోంది. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చిన నాయకులు ఇప్పుడు కష్టకాలంలో ముఖం చాటేశారని జవహర్ నగర్ వాసులు విమర్శిస్తున్నారు. "ప్రజల కష్టాలు వారికి పట్టవా? కనీసం వచ్చి సమస్యలను చూసే ప్రయత్నం కూడా చేయరా?" అని ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, నాయకుల నిష్క్రియాపరత్వం వల్ల తమకు దిక్కుతోచడం లేదని, పరిస్థితి ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడానికి వెనుకాడమని హెచ్చరిస్తున్నారు. తక్షణమే రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, జేసీబీని రిపేర్ చేయించి, వర్షపు నీటిని తొలగించాలని జవహర్ నగర్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# రైతులకు మెరుగైన దిగుబడుల భరోసా




**చేవెళ్ల సెప్టెంబర్ 18(నినాదం):** ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాన్ని అందించాలని ఉద్దేశంతో మొదలుపెట్టిన (క్యూ ఎస్ ఈ వి) కార్యక్రమంలో భాగంగా జూన్ మాసంలో వివిధ జిల్లాలలో మండలాలకు అవసరమైన వరి, జొన్న, కంది విత్తనాలను ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ వ్యవసాయ శాఖ సౌజన్యంతో రైతులకు అందజేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం చేవెళ్ల మండల పరిధి కుమ్మెర, రావులపల్లి గ్రామాలలో కునారం సన్నలు (కే ఎన్ హెచ్-1638) అనే రకం యొక్క సామర్థ్యాన్ని పర్యవేక్షించేందుకు బయోటెక్నాలజీ విభాగం రాజేంద్రనగర్, హైదరాబాద్ సీనియర్ శాస్త్రవేత్త డా. కే. సుజాత వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. మొక్కల పెరుగుదల సామర్థ్యం చూసి మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఏఈఓ బాలకోటేశ్వరరావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు స్వచ్ఛ భారత్ అభియాన్ ఎంతో దోహదం : భరత్ సింహారెడ్డి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ అయోధ్య నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛ భారత్ అభియాన్ నియోజకవర్గ కో-కన్వినర్ వేముల రమేష్, 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పాల్గొని పాఠశాల



పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా భారత్ సింహారెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని అప్పుడే స్థానిక ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమంలో ప్రతి వ్యక్తి బాధ్యతగా చేయూతనందించాలని స్వచ్ఛందంగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, అంజయ్య,వీరేశం,సతీష్ గౌడ్,పాపయ్య దొర,శ్రవణ్ బోస్,సోనీ,వెంకట్,క్రాంతి,శ్రీకాంత్, మహేష్,శ్రవణ్,శివ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భూములు పంచిన ఘనత కమ్యూనిస్టులదే

### సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

**హుస్నాబాద్, సెప్టెంబర్ 18 నినాదం :** భూమి,భుక్తి,విముక్తి కోసం దున్నేవానికి భూమి కావాలని, వెట్టి చాకిరిని మట్టు పెట్టాలని సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కుల, మతాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా సాగించిన పోరాటమని ఈ పోరాటాన్ని మతోన్మాద శక్తులు కుల మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించి చరిత్రను వక్రీకరిస్తున్నారని ఇలాంటి మతోన్మాద శక్తులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవంలో భాగంగా బుధవారం రోజున హుస్నాబాద్ పట్టణంలో తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధుడు అనబేరి ప్రభాకర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీపీఎం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్ మాట్లాడుతూ ఆనాడు నైజాం రజాకార్లు భూస్వాములు దొరలు జాగిర్దారులు దేశ్ముఖ్ లకు వ్యతిరేకంగా పీడనకు దోపిడీకి గురవుతున్న ప్రజలందరినీ ఐక్యం



చేసి పది లక్షల ఎకరాల భూములు పంచిన,4000 మంది ప్రాణాలర్పించి ప్రజలను రక్షించిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. ఆనాటి చరిత్రకు ఏమాత్రం సంబంధంలేని మతోన్మాద శక్తులు నేడు మేము ఆ పోరాటానికి వారసులమని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రజలకు అనేక హక్కులు కల్పించిందని ప్రజలు ఆత్మగౌరవంతో తలెత్తుకొనే విధంగా అయ్యా బాంచన్ అనే బక్కోడిని నిటారుగా నిలబెట్టిన పోరాటం అన్నారు. ఆ పోరాట ఫలితంగానే భూసంస్కరణ చట్టం అమల్లోకి వచ్చిందని దానివల్ల పేదల చేతుల్లో భూములు ఉన్నాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసిన వర్గ పోరాటం అన్నారు. నేడు పాలకులు నాటి భూ సమస్యను ఇంకా పరిష్కారం చేయడం లేదని ఇప్పటికీ లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు వ్యవసాయానికి,నివాసానికి యోగ్యంగా ఉన్నాయని వాటిని పేదలకు పంచడంలో పాలకవర్గాలు పూర్తిగా వైఫల్యం చెందాయన్నారు. నాటి అమరవీరుల స్పూర్తితో బలమైన పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్,శెట్టిపల్లి సత్తిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు వెంకట మావో,రవికుమార్, తిప్పారపు శ్రీనివాస్,నాయకులు గూగులోతు శివరాజ్,నాగరాజు, కల్లుగీత సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ కొమురయ్య,బానోతు రాజు నాయక్, సాయి,చరణ్,గిరిధర్ రావు,బాబీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అనుభవం ఉన్న రైతులు అయిల్ ఫామ్ సాగుపై అవగాహన కల్పించండి

### కోకో, వక్క పంట సాగు ఎంతో మేలు చేస్తుంది

### అయిల్ ఫామ్ తోటలో ఆంతర పంట కోకో సాగు కు ఎకరాకు 12వేలు రాయితి

### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట ప్రతినిధి (నినాదం):** అయిల్ ఫామ్ సాగు లో అంతర్ పంట వేయడం వలన ఎంతో మేలు జరుగుతుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. ఇటీవల అశ్వరావు పేట కు వెళ్లి అయిల్ ఫామ్ సాగు లో అంతర్ పంట సాగు అయిన కోకో వక్క పంటలను సందర్శించిన రైతు లతో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు.. అయిల్ ఫామ్ సాగు చేయడం ఎంతో మేలు జరిగిందని మీరు అయిల్ ఫామ్ సాగు చేసి నాల్గు సంవత్సరాలు గడిచిందని వాటి ఫలితాలు కండ్ల ముందు చూడటం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని అన్నారు కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ఇంపోర్ట్ డ్యూటీ ని 28 ఉంటే దాన్ని 18 కి తగ్గించింది దీని బీజేపీ ప్రభుత్వం పై పోరాటం చేస్తామన్నారు..మీకు అయిల్ ఫామ్ సాగు లో ఎంతో అనుభవం ఉందని మీరు ఎంతో మంది రైతులకు స్పూర్తి, ఆదర్శం మని చెప్పారు.. ఇంకా మరికొంత మంది రైతు లకు మీ కల్ల ముందు జరిగిన ప్రత్యక్ష లాభాన్ని ఇతర రైతు లకు అవగాహన కలిపించాలని సూచించారు. అయిల్ ఫామ్ లో కోకో సాగుకు ఎకరానికి 12వేల రాయితి ఉందన్నారు అదనంగా 80 వేల నుండి లక్ష రూపాయల వరకు ఆదాయం వస్తుందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. కోకో పంట వేస్తే ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు..అంతర్ పంట సాగు ని వేసుకువాలని సూచించారు.. అయిల్ ఫామ్ సాగు కు మరో ముందడుగని, అయిల్ ఫామ్ సాగుని మరింత ప్రోత్సహించాలని మిరే అయిల్ ఫామ్ బ్రాండ్ అంబాసిడర్లని చెప్పారు..రైతు లకు మేలు చేసే దిశగా అయిల్ ఫామ్ సాగు విస్తరణ పెంచే అడుగులు వేయాలని సూచించారు.. రైతు లకు మేలు జరిగే ఈ పంట కు రైతు లకు ఎల్లప్పుడూ నా సహాయ సహకారం ఉంటుందని చెప్పారు.

# రక్తసిక్త మవుతున్న రహదారులు

### చోధ్యం చూస్తున్న ప్రజా ప్రతిధులు అధికారులు

**వికారాబాద్, సెప్టెంబర్18 (నినాదం) :** రావాణ వ్యవస్థ పై అభివృద్ధి ఆధారపడి ఉన్నదన్న సత్యం సత్యదూరం. అందుకు నాణ్యమైన రోడ్ల నిర్మాణం కొలమానం. ఈ విషయాన్ని గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వం విస్మరించింది అనేది నేడు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ధ్వంసమైన అన్ని రకాల రోడ్ల దుస్థితి అద్దం పడుతోంది. ఉన్న ప్రతి రోడ్డు గుంతలమయమై ప్రతి గుంత వద్ద యమభటలు కొలువు దీరారు. ఈ నేపథ్యంలో గుంతలు రోడ్లపై రాకపోకలు సాగించే ప్రజల ప్రాణాలు హరించుకు పోతున్నారు. జిల్లాలో ఎక్కడో ఒక చోట ధ్వంసమైన రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నాయి. విలువైన ప్రాణాలు గాల్లో కలుసుతన్నాయి. బుధవారం జిల్లా కేంద్రం సమీపంలో గుంతను తప్పించబోయి ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. అత్తమ్మ అంత్యక్రియలకు హాజరు కావడానికి బైక్ పై వెళుతూ ప్రమాదానికిగురై అక్కడికి అక్కడే ప్రాణాలు విడిచారు. ఈ నేపథ్యంలో గురువారం రోడ్డుపై ఏర్పడిన గుంతలపై మట్టి పోసి చేతులు దులుపుకోవడంపై సర్వత్రా చర్చనీయంశమైయింది. అధికారుల, ప్రజాప్రతినిధుల పనితీరును పలువురు ప్రశ్నించారు. ఈ లాంటి ఘటనలు జిల్లాలో నిత్యకృత్యమైయ్యాయని చేతులు కాలాక ఆకులు పట్టు కున్న ఛందంగా ప్రాణాలు పోయాక చర్యలు తీసుకోవడం విడ్డూరమని పరిశీలకులు విమర్శిస్తున్నారు. రోడ్ల పరిస్థితి బాగులేదని రోడ్లపై నిరసనలు తెలుపుతున్న తీరు జిల్లాలో కొనసాగుతోంది. నిర్మాణాల్లో నాణ్యతలోపంతో నిర్మించిన నెలలకే రోడ్లు పాడవుతున్న తీరుపై మండిపడుతున్నారు. పనుల్లో నాణ్యత పాటించడంలో కాంట్రాక్టులు పార్తిగా నిర్లక్ష్యధోరణి అలంభిస్తున్నారని ఈ విషయంలో సంబంధిత అధికారులు చోధ్యం చూస్తున్నారని పలువురు





ఆరోపిస్తున్నారు. నిర్మాణం దశలోనే రోడ్లు పాడవుతున్న దుస్థితి లేకపోలేదని ఇది ముమ్మాటికి పాలకుల, అధికారుల పనితీరుకు నిర్లక్ష్యమేనని ప్రజా ధనాన్ని పాడుచేస్తున్నారని ఈ నీచ సాంస్కృతికి చరమగీతం పాడాలని దానికి ఉన్నత అధికారులు, పాలకులు భాధ్యత తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కాంట్రాక్టర్ పనితీరు బాగులేనప్పుడు ఆయన లైసెన్స్ రద్దు చేయడం, లేదంటే చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు ధ్వందవైఖరి ప్రదర్శించడమే నిదర్శమని పలువురు భావిస్తున్నారు. వికారాబాద్ జిల్లా విషయంలో కాంట్రాక్టర్లు ప్రజా ప్రతినిధులతో మమేకం కావడం అందులో రాజకీయపరమైన సమర్థత లేకపోవడం, రాష్ట్ర స్థాయిలో చక్రం దింపే బలమైన నాయకత్వం లేకపోవడం లాంటి పరిస్థితిలో జిల్లాలో నాణ్యమైన పనులు చేయడంలో లోటు పాట్లు ఉన్నాయని భావిస్తున్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా రోడ్ల విస్తరణ, అభివృద్ధి కోసం ప్రభుత్వం 946 కోట్ల రూపాయలు మంజూరీ చేసింది. అయితే పనులు కొన్ని ప్రాంతాల్లో ప్రారంభ మైయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో ప్రారంభం కావాల్సింది ఉంది. పరిగి, వికారాబాద్ షాద్ నగర్ రోడ్ల విస్తరణ, అభివృద్ధికి 240 కోట్లు, గడిసింగపూర్, రంగారెడ్డిపల్లి, గోధుమ్ గూడ 210కోట్లు, మైల్వార్, కొడంగల్ టౌన్, అగ్గనూర్, రహదారి నిర్మాణానికి 151కోట్లు, వికారాబాద్, తాండూర్ 59కోట్లు, తుంకిమెట్ల, నారాయణపూర్ 295 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరీ చేసింది. వీటితో పాటు జిల్లాలో అంతర్గత రోడ్ల అభివృద్ధి, విస్తరణ కోసం మరో 300 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరీ చేసింది. ఈ నిధులతో రోడ్ల విస్తరణ, అభివృద్ధి జరిగే తప్ప జిల్లాలో రోడ్ల సమస్యలు పరిష్కారం కావు. అయితే ప్రభుత్వం నిధులు మంజురీ చేసి విడుదల చేసినప్పటికి నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఉంది. ఎప్పటిలాగే తుతూ మంత్రంగా పనులు చేయకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పరిశీలకులు భావిస్తున్నారు. ఇప్పటికే ప్రజలు ధ్వంసమైన రోడ్లపై రాకపోకలు సాగిస్తూ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని రోడ్ల నిర్మాణం లో నాణ్యత పాటించకుండా నిర్మాణం చేసినట్లుయితే వారి ఆగ్రహనికి తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

# ఆశా వర్కర్లు ఫిక్సిడ్ వేతనం రూ.18,000వేలు చెల్లించాలి

### ఆషా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి

**సిద్దిపేట నినాదం :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో కార్మికకర్షక భవనంలో సీఐటీయూ అనుబంధ ఆషా వర్కర్ల జిల్లా 4వ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యతిథిగా ఆషా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి హాజరై మాట్లాడుతూ ఆశా వర్కర్లకు




ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు చెల్లిం చాలని ఇన్సూరెన్స్ సౌకర్యం 50 లక్షలు చెల్లించాలని మట్టి ఖర్చుల నిమిత్తం 50 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని గత కొన్ని నెలలుగా పోరాటాలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. . కార్మికులకు నెలకి 26 వేల వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేసి స్కీంకు బడ్జెట్లో పెంచి ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనాలు నెలకు 26వేల రూపాయలు అమలు చేసి ఉద్యోగ భద్రత, పీఎఫ్,ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్,ఇన్సూరెన్స్ లను వెంటనే అమలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.గోపాలస్వామి సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్,ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ ఆశా వర్కర్లు భూలక్ష్మి, భాగ్యలక్ష్మి, శ్యామల,భారతమ్మ,నీరజ, యాదలక్ష్మీ, రజిత,సంతోష,శ్రీలత, బాలమణి,రేణుక పుష్పలత, భాగ్యలక్ష్మి, వాణి, సరోజ తదితరులు పాల్గొన్నారు

# ఓసిడబ్ల్యూ నిధులను దారి మళ్ళించొద్దు

### సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన

**కీసర, సెప్టెంబర్ 18, (నినాదం) :** బిఓసిడబ్ల్యూ నిధులను దారి మళ్ళించొద్దు. సీఐటీయూ. తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ సిఐటియు అనుబంధం కీసర మండల పరిధిలోని దమ్మైగూడ చౌరస్తా వద్ద భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం నిర్వహించారు. సిఐటియు కీసర మండల నాయకుడు బంగారు నర్సింగ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ బిల్డింగ్, అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చింతకింది అశోక్ ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను దుర్వినియోగం చేయకుండా, ప్రైవేట్ వ్యక్తులకు సంస్థలకు దారా దత్తం చేయకుండా ప్రభుత్వమే నేరుగా కార్మిక ప్రయోజనాలకే ఖర్చు పెట్టాలని బి ఓ సి డబ్ల్యూ అధికారులను డిమాండ్ చేశారు. అడ్డా కార్మికుల కు సంక్షేమ పథకాలు సక్రమంగా అందే విధంగా కృషి చేయాలి. కార్మిక శాఖ సంబంధిత అధికారులు ప్రతి అడ్డాలో సమగ్ర సర్వే నిర్వహించి కార్మికులు అందర్నీ వెల్ఫేర్ బోర్డులో పేర్లు నమోదు చేసే విధంగా కృషి చేయాలి. కార్మికులందరికీ హెల్త్ కార్డులు, లేబర్ కార్డులు అందజేయాలి. కార్మికులకు మౌలిక సదుపాయాలైన అడ్డ మీద షెడ్డు ఏర్పాటు చేయాలి. త్రాగునీరు ఏర్పాటు చేయాలి, మరుగుదొడ్లు , టాయిలెట్లు ఏర్పాటు చేయాలి. ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయాలి. అర్హులైన వారికి భవన నిర్మాణ కార్మికునికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలి. భవన నిర్మాణ కార్మికునికి 55 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి. మండల ఏ ఎల్ ఓ అధికారులు అడ్డాలపై ప్రత్యేక దృష్టి పెట్టి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇవ్వాలి. గ్రామీణ ఉపాధి పథకాన్ని పట్టణ ఉపాధి పథకం ద్వారా ప్రతి కార్మికునికి 200 రోజులు పని కల్పించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ డబ్ల్యూ నాయకులు రోషన్, రాజు, జంగయ్య, వెంకటయ్య, శ్రీనివాస్, యాదగిరి, నాగరాజు, మహిళా నాయకురాలు యాదమ్మ, సోని తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, నేటి తరం యువతకు బతుకమ్మ గురించి తెలుపవలిసిన అవసరం మనందరిపైన ఉన్నదని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. గురువారం శేరిలింగంపల్లి మండల రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్ కరెస్పాండెంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బీహెచ్ఈఎల్ అంబేద్కర్ స్టేడియంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో 40 పాఠశాలల నుండి 2000 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి తెలంగాణ ఆచార సంస్కృతిని ప్రతిబింబించేలా ఆనందంగా ఆడిపాడి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం మన ఆనవాయితీ అని, ప్రతి ఒక్కరూ నవరాత్రి ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించుకుంటారని అందరికీ అమ్మవారి కృప ఉండేలా కోరుకున్నట్లుగా తెలియజేశారు. విద్యార్థులతో బతుకమ్మ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ అధ్యక్షులు ఏఆర్ పవన్ కుమార్, కార్యదర్శి పి త్రిమూర్తులు, ఖజాంచి, శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ సత్యవాణి, ట్రాస్మా అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ డాక్టర్ కే అనిల్ కుమార్, సీనియర్ కరస్పాండెంట్స్ లయన్ బి వెంకటేశ్వరరావు, నరేంద్రబాబు, ఎస్ ఎన్ రావు, విజయ్, సలీం, రోజి, ప్రదుమ్న, సురేష్, కమలేష్, రత్నకుమారి, రవీందర్, శైలజ, జితేందర్, సుష్మిత, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నాటి నైజాం, నేటి మోడీ సర్కారు పాలన ఒక్కటే

### చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి,ఆర్ఎస్ఎస్

### సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య.

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18 (నినాదం) :** ఆనాటి నైజాం పాలన, నేటి మోడీ పాలనలో తేడా ఏమీ లేదు అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.వీరయ్య హాజరై మాట్లాడారు. నేటి సభలో కేంద్ర మంత్రి రాజనాథ్ సింగ్ అన్ని అబద్ధాలే మాట్లాడారు అన్నారు. విమోచన దినం అనేది పెద్ద అబద్ధం అని,ట్రంప్ పెత్తనం చేస్తుంటే మోడీ తల వంచుకుంటూ ఉన్నారని దేవ చేశారు. కేంద్ర మంత్రులకు దేశ భక్తులుగా చెప్పుకునే అర్హత లేదు అని, అది దేశ ద్రోహుల గ్యాంగ్ అన్నారు. తెల్ల దొరల కోసం పని చేసిన వారు దేశ ద్రోహులే అన్నారు. హైదరాబాద్ పోరాటంలో బిజెపి ఆనవాళ్లు లేవు అన్నారు. నాటి రజాకార్లకు , నేటి ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలకు పెద్ద తేడా ఏమీ లేదని ఎద్దేవా చేశారు . ప్రధాని మోడీ రాజుగా వ్యవహరిస్తుండటం బాధాకరం అన్నారు. నిజాం కాలంలో భాషాధిక్యం ఉండేది అని, నేడు ఇంకా బానిస మనస్తత్వం పోలేదు అన్నారు. అప్పట్లో ఉర్దూ, నేడు హిందీని బలవంతంగా రుద్దుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాతృ భాషను పక్కన పెట్టడం సరి కాదని, నిజాం రాజు భూస్వాముల పరిరక్షణకు కోసం నిలబడితే నేడు మోడీ, అమిత్ షా అంబానీ, ఆదానిల పరిరక్షణ కోసం నిలబడ్డారని ప్రభుత్వ విధానాలను తప్పుపట్టారు. నెహ్రూ, షేక్ అబ్దుల్లా వల్లనే నేడు జమ్మూ, కాశ్మీర్ భారత దేశంలో కలిసింది అన్నారు. సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ తెలంగాణలో పేదలకు భూములు పంచిన ఘనత కమ్యూనిస్టులదే నాడు భూమి, భుక్తి,విముక్తి కోసం దున్నేవానికి భూమి కావాలని, వెట్టి చాకిరి మట్టు పెట్టాలని సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కుల, మతాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా సాగించిన పోరాటమని ఆయన పేర్కొన్నారు. ఈ పోరాటాన్ని మతోన్మాద శక్తులు కుల మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించి చరిత్రను వక్రీకరిస్తున్నారని, ఇలాంటి మతోన్మాద శక్తులకు ప్రజలు తగిన





బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు,బాచుపల్లి మండల కార్యదర్శి బి.వెంకటరామయ్య, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్, సిపిఎం పార్టీ బాచుపల్లి మండల కమిటీ సభ్యులు బాలవెంకటేశ్వరరావు, కృష్ణయ్య, సూర్య ప్రకాష్,చంద్రశేఖర్, సిపిఎం సీనియర్ సిహెచ్ కృష్ణారావు, సిపిఎం నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 19
సెప్టెంబర్ 2025


## ఉద్యోగులకు పిఆర్సి అమలు చేయాలి

### -టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటప్ప




**చేవెళ్ళ సెపెంబర్ 18(నినాదం):-** ఉద్యోగులకు పిఆర్సి ని అమలు చేసి పెండింగ్ డీ ఏ లను తక్షణమే విడుదల చేయాలని, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటప్ప డిమాండ్ చేశారు. గురువారం చేవెళ్ల మండలంలో ని వివిధ పాఠశాల లను టీఎస్ యుటిఎఫ్ చేవెళ్ల కమిటీ సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటప్ప పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా సీపీస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని కోరారు. 30 నుండి 40సంవత్సరాలు సర్వీస్ చేసిన ఉద్యోగికి రిటైర్డ్ అయిన తరువాత పెన్షన్ లేకపోవడం అన్యాయంఅని, ఆ కుటుంబం పరిస్థితి ఇబ్బందికరంగా ఉంటుంది. సీపీస్, యుపిఎస్ విధానాలు ఏవి కూడా కటుంబానికి భద్రతను ఇవ్వవు కావునా ఓ పి ఎస్ ను అమలు చేయాల్సిందే. జిల్లా కార్యదర్శి మహమ్మద్ అక్బర్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న బిల్లులన్నింటిని వెంటనే ఉపాధ్యాయుల ఖాతాలో జమ చేయాలని అన్నారు. అన్ని పాఠశాలల్లో నాన్ టీచింగ్ స్టాఫ్ ను నియమించాలని కోరారు. ఉపాధ్యాయలకు బోధ నేతర పనులు కేటాయించవద్దు. ఆన్లైన్ పనులు చేయడానికి ప్రత్యేకమైన సిబ్బందిని కేటాయించి ఉపాధ్యాయులను తరగతి గదికే పరిమితం చేయాలని అప్పుడే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి. అక్బర్ జిల్లా కమిటీ సభ్యులు కిరణ్ మహేందర్ రెడ్డి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్ కుమార్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

### -సామాజిక కార్యకర్త లక్కపాక కృష్ణ

**కోదాడ, సెప్టెంబర్ 18 (నినాదం):**
ప్రభుత్వ అనుమతులు లేకుండా జిల్లాలో నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త లక్కపాక కృష్ణ జిల్లా కలెక్టర్ కోరారు... ఈ మేరకు కలెక్టర్ కు ఫిర్యాదు పత్రం అందజేశారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులను కోచింగుల పేరుతో తల్లిదండ్రులను ప్రలోభ పెట్టి పాఠశాల నుండి తీసుకువెళ్లి ఎలాంటి కనీస సౌకర్యాలు లేకుండా ఇరుకు గదులలో నిర్బంధించి విద్యను బోధిస్తున్నారని, పాఠశాలలకు దూరంగా ఉంచి వారి భవిష్యత్తును విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని ఫిర్యాదులో ఆరోపించారు. విద్య హక్కు చట్టం 2009 లోని ఆర్టికల్ 21 ఏ ప్రకారం ప్రాథమిక విద్యను అభ్యసించే విద్యార్థులందరూ పాఠశాలల్లోనే విద్యను అభ్యసించాలని పాఠశాలలకు వెలుపల అనగా కోచింగ్ సెంటర్లో ఉండకూడదని గుర్తు చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంతో పాటు, కాశి గూడెం, చివేంల,మోతే , బొప్పారం, ఆత్మకూర్ మండలాలలో కొన్ని సంవత్సరాలుగా అనుమతులు లేకుండా అక్రమంగా కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నరాని తెలిపారు. ఈ కోచింగ్ సెంటర్ల నిర్వహకులు రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ రూల్ ఫైర్ సేఫ్టీ పరిశుభ్రత ఫీజు నియమాలు భద్రతా ప్రమాణాలు ప్రభుత్వ పాఠశాల నుండి బలవంతపు బదిలీలను స్పష్టంగా ఉల్లంఘిస్తూ విద్యార్థుల భవిష్యత్తును భద్రతకు ముప్పు కలిగిస్తున్నారని తక్షణమే కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## జర్నలిస్ట్ హరికిషన్ తండ్రి మృతి బాధాకరం

### -కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ, సెప్టెంబర్ 18(నినాదం):**
సీనియర్ జర్నలిస్ట్ నారపరాజు హరికిషన్ తండ్రి వెంకట సత్యనారాయణ అకాల మరణం బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో గురువారం వారి స్వగృహం వద్ద వెంకట్ నారాయణ పార్థివదేహానికి గురువారం ఆయన నివాళులు అర్పించారు. ఉపాధ్యాయ వృత్తిలో ఆయన చేసిన సేవలు అభినందనీయమని గుర్తు చేశారు. అనంతరం జర్నలిస్ట్ హరికృష్ణను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, కర్ల సుందర్ బాబు సుంకర అబీధర్ నాయుడు తదితరులు ఉన్నారు.

## ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్య శిబిరానికి ఎంపిక

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 ( నినాదం) :** శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల బి జెడ్ సి ఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని శ్రీవల్లి తమిళనాడు రాష్ట్రంలోని తంజావూరు లో జరిగే ఎన్ ఎస్ ఎస్ జాతీయ స్థాయి శిబిరానికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వి. వెంకటేశులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులలో సామాజిక సేవ నాయకత్వ లక్షణాలు ఏర్పడతాయని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, ప్రోగ్రాం ఆఫీసర్లు, అధ్యాపక సిబ్బంది విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఓటరు జాబితా ..తప్పుల తడక..

### -ఒకే వ్యక్తి పేరుమీద రెండేసి ఓట్లు
### -యసంతాపురం గ్రామస్తుల ఆరోపణ
### -ఫిర్యాదు చేసిన స్పందన కరువు..




**కోదాడ, సెప్టెంబర్ 18 (నినాదం):**
గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితా తప్పుల తడకలా ఉందని అనంతగిరి మండలం యసంతాపురం గ్రామ ప్రజల ఆరోపిస్తున్నారు. తప్పుల్లేని జాబితాను సిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల యంత్రాంగం స్పష్టమైన ఆదేశాలిచ్చినా అనంతగిరి మండలంలోని వసంతాపురం గ్రామపంచాయతీ జాబితా అలా కనిపించడం లేదు. ఓటరు జాబితాలో తప్పులు సవరించడానికి సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారని అధికారులు వెల్లడించినా యథావిధిగా తప్పులతో జాబితా విడుదల కావడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని ఓటరు జాబితాలో చనిపోయినవారి పేర్లు దర్శనమిస్తున్నాయి. ఒకే వ్యక్తి పేరుమీద రెండేసి ఓట్లు ముద్రించడం, స్థానికంగా చిరునామా లేనివారికీ ఓట్లు కల్పించడం గమనార్హం. గ్రామంలో 30 వరకు డబల్ ఓట్లు కల్పించడంతో పాటు వివాహమై అత్తారింటికి వెళ్లిన వారి పేర్లను ఇతర పట్టణాలలో నివసిస్తూ అక్కడ ఓటు హక్కు పొందిన ఇక్కడ జాబితా నుంచి తొలగించలేదు. గ్రామంలో వార్డుల విభజన సరిగ్గా జరగలేదన్న ఫిర్యాదులు వచ్చాయి. రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అయితే, అధికారులకు రాతపూర్వకంగా జాబితాల తప్పులను గ్రామస్తులు చూపించిన ఓటరు జాబితాలో పేర్లు తొలగించడం ఇప్పుడు వీలుకాదని అధికారులు చెబుతున్నారు. ముసాయిదా జాబితా సవరణ కంటే ముందుగానే ఆకలపక్ష నాయకులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన నిర్లక్ష్యం వహించారని ఆరోపిస్తున్నారు.

# సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలను ఖండించిన రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు సెప్టెంబర్ 18 (నినాదం) :** కొన్ని చానల్లో సోషల్ మీడియాలో నా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బ తినే విధంగా తప్పుడు వార్తలు వస్తున్నాయని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఈ మధ్యకాలంలో ఆంధ్రజ్యోతి పేపర్ ని తలపించేలా అందజ్యోతి అనే పేరుతో ప్రింట్ చేసి కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి లేదన్న రాజగోపాల్ రెడ్డి అనే శీర్షికన నేను అనని మాటలు అన్నట్లు ప్రచురిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి గురించి మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో ప్రస్తావించిందే నేనేనని అన్నారు. నాకు మంత్రి పదవి రానందుకు రేవంత్ రెడ్డి పైన, ప్రభుత్వం పైన నేను అనని మాటలను అన్నట్టు తప్పుడు కథనాలను సృష్టించి అబద్దాలను ప్రచారం చేస్తున్నారని, ఆయన అన్నారు. నా పైన వచ్చే తప్పుడు వార్తలను అబద్దాలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, ఒకసారి ఎంపీగా, ఒకసారి ఎమ్మెల్సీగా, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నాకు! కాంగ్రెస్ పార్టీ అన్న, సోనియా గాంధీ, అన్న రాహుల్ గాంధీ అన్నా ఎంతో అభిమానమని తెలియజేశారు. మా కుటుంబమే కాంగ్రెస్ పార్టీ నేపథ్యం. నేను రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని, పార్టీ పెడుతున్నానని తప్పుడు వార్తలు రాస్తున్నారు. కొందరు గిట్టని వ్యక్తులు నా ప్రతిష్ట దెబ్బతీయడానికి సోషల్ మీడియా ద్వారా అవస్తవాలు పుకార్లు ప్రచారం చేస్తున్నారు. దయచేసి తెలంగాణ సమాజం ఈ పుకార్లను నమ్మవద్దని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు దృష్ట్యా, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కొన్ని సందర్భాలలో అంతర్గతంగా బహిర్గతంగా ఈ విధంగా చేస్తే బాగుంటుంది అని కొన్ని వేదికల్లో చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ విషయంలో కొంతమంది అనుకూలంగా మార్చుకున్నారని అనుమానాలు ఉన్నాయి. భూ నిర్వాసితుల విషయంలో కూడా తగిన పరిహారం ఇచ్చి న్యాయం చేస్తే బాగుంటుంది అని నా అభిప్రాయం చెప్పాను. ఈరోజు కూడా నేను గుంటూరు ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరవ్వడానికి వెళ్తుంటే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ని కలవడానికి వెళ్తున్నాడని పుకార్లు సృష్టిస్తున్నారు. నేను గుంటూరు వెళుతున్నాను అంటే మా నియోజకవర్గంలో నుంచి కూడా కొంతమంది నాయకులు నాతో వస్తా అన్నారు నేను మా నాయకులు కలిసి గుంటూరులో ప్రవేట్ కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత అటు నుండి విజయవాడ వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకొని వద్దామని వెళ్తున్నాం. దానికి నేను జగన్ ని కలవడానికి వెళ్తున్నానని దుష్ప్రచారం చేస్తున్నారు. నా రాజకీయం గురించి నా భవిష్యత్తు గురించి నేను మీడియా సమావేశం పెట్టి చెబుతాను తప్ప అప్పటివరకు ఈ దుష్ప్రచారాలను నమ్మకండని తెలంగాణ సమాజాన్ని కోరుతున్నానని అన్నారు.

## పోషణ మాసం షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి



**మిర్యాలగూడ సెప్టెంబర్ 18(నినాదం ):** పోషణ మాసం కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని మిర్యాలగూడ ఐసీడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. మిర్యాలగూడ ఐసీడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో పీఓ మమత ఆధ్వర్యంలో మండల పరిషత్ మీటింగ్ హాలులో 3 రోజుల పోషన్ భీ - పడాయి భీ శిక్షణ షెడ్యూల్ ప్రకారం నిర్వహించుకొని గురువారం ముగించారు. ఈ సందర్భంగా సీడీపీఓ, సూపర్వైజర్లు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం అంగన్వాడీ టీచర్ దివ్యాంగుల పిల్లలను గుర్తించడం, వారి సంరక్షణ గురించి అంగన్వాడీ టీచర్స్ తల్లిదండ్రులకు కల్పించాల్సిన అవగాహన, గృహ సందర్శనల ప్రాముఖ్యత గురించి వివరించారు. అదేవిధంగా మిర్యాలగూడ ప్రాజెక్ట్ పరిధిలో అక్టోబర్-16 వరకు పోషణ మాసం కార్యక్రమాలు నిర్దేశించబడిన థీమ్స్, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సీడీపీఓ మమత టీచర్స్ కి తెలిపారు. అదేవిధంగా పోషణ మాసం ప్రారంభోత్సవ సందర్భంగా పోషణ మాసం ప్రతిజ్ఞను నిర్వహించి, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు వివరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు రాధిక, వాణి, లీలాకుమారి, నజీమాబేగం, నాగమణి, పద్మ, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.


## చికిత్స పొందుతున్న వ్యక్తులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**మునుగోడు సెప్టెంబర్ 18 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. నారాయణపురం మండలం, రాచకొండ గ్రామ పంచాయతీకి చెందిన. కారంటోత్ కృష్ణ అనారోగ్యంతో హాస్పిటల్ చేరగా, అలాగే ఎనగంటి తండా గ్రామ పంచాయతీకి చెందిన. కారంటోత్ రాజు యాక్సిడెంట్లో కాలు విరగడం వలన వీరిద్దరిని హయత్ నగర్ నీలాద్రి హాస్పిటల్ లో చేర్చడం జరిగింది. కావున అట్టి విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాస్పిటల్ వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మునుగోడు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారికి ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా వారితోపాటు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కారంటోత్ జగ్రామ్ నాయక్, మాజీ చందూర్ మార్కెట్ చైర్మన్ మరియు బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ నరసింహ నాయక్, పార్టీ సీనియర్ నాయకుడు కారంటోత్ లక్ పతి , పాల్గొన్నారు.


## వీధి వ్యాపారంలో లోన్లను వెంటనే మంజూరు చేయాలి

### బ్యాంకర్ల సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



**మిర్యాల గూడ, సెప్టెంబర్ 18 (నినాదం) :** మున్సిపల్ కార్యాలయంలో గురువారం పట్టణస్థాయి బ్యాంకర్ల సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకర్స్ పీఎం స్వామిది లోన్ల విషయంలో ప్రస్తుతము లోక కళ్యాణ్ మేలా క్యాంపులు ఈ నెల 17వ తారీకు నుండి వచ్చే నెల రెండవ తారీకు వరకు నిర్వహిస్తున్నామని ఈ క్యాంపుల్లో వీధి వ్యాపారులకు మొదటి విడత 15000 రూపాయలు రెండో విడత 25వేల రూపాయలు మూడో విడత యాభై వేల రూపాయలు రుణం మంజూరు చేయాలన్నారు. 50వేల రూపాయల రుణం తీరిపోయిన తర్వాత వ్యాపారులకు 30000 రూపాయల క్రెడిట్ కార్డు ఇవ్వాలి అన్నారు. అదేవిధంగా బ్యాంకులలో ఉన్నటువంటి %చీూా% విషయంలో కూడా మున్సిపాలిటీ నుంచి పూర్తిగా సహకరిస్తామని %చీూా% రిసోర్స్ పర్సన్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్ల ద్వారా క్లియర్ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి బక్కయ్య , కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు వివిధ బ్యాంకుల అధికారులు బి అజయ్, అనిల్ కుమార్ ,బి. రమేష్ ,నాగరాజు, వరప్రసాద్ శ్రీ హర్ష ,క్రాంతి కుమార్ ,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులన్నీ ఫుల్ - గంటల తరబడి ఎదురుచూపులు




**మల్హర్, సెప్టెంబర్ 18 (నినాదం) :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మంథని నుండి మండల కేంద్రమైన తాడిచెర్ల,మల్లారం కు ప్రయాణం చేయాలంటే గంటల తరబడి పడిగాపులు పడవలసిన దుస్థితిదాపురించిందని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారంమంథని బస్టాండ్ లో ఉన్న పలువురు ప్రయాణికులు తాడిచెర్ల బస్సు కోసం గంటలతరబడి పడిగాపులు పడ్డట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు సద్దుల బతకమ్మ, దసరపండుగల నేపథ్యంలో ప్రయాణికులు రద్దీ ఎక్కువగా ఉంటుంది. దానికి అనుగుణంగాఆర్టీసీ అధికారులు బస్సులు ఏర్పాటు చేయాలి. తాడిచెర్ల మల్లారం కు రెండుబస్సులు పెద్దతూండ్ల కి మంథని కి మరో బస్సు నడుస్తుండేదని గత కొన్నిరోజులుగా బస్సులు తగ్గించడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులుచెప్తున్న మాట. ఇది ఇలా ఉండగా గతంలో పండుగ సందర్భంగా ప్రత్యేక బస్సులుసైతం ఏర్పాటు చేసినట్లు పలువురు తెలిపారు. కానీ ఉచిత బస్సు వల్లేనో లేక ఏకారణమో తెలియదు కానీ గురువారం బస్ కోసం మంథని బస్టాండ్ లో తాడిచెర్లబస్సు కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చిందని అలాఉన్నప్పటికీ బస్సు లో విపరీతమైన రద్దీ తో చేసేది లేక ఒక్కొక్కరికి రూ 50రూపాయలతో వ్యయప్రయాసలకు ఓర్చి ఆటోలో తాడిచెర్ల కు వచ్చినట్లు పలువురుమహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అటు భూపాలపల్లి జిల్లా కేంద్రానికి రహదారిలేక వెళ్లలేని పరిస్థితి. ఇటు నియోజకవర్గానికి బస్సు లో రావడానికి సైతంప్రతి రోజు ఇలాంటి పరిస్థితే ఎదురౌతున్నట్లు తాడిచెర్ల. మల్లారం,చిన్నతూండ్ల, పెద్దతూండ్ల గ్రామాల ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. ఉచితబస్సు ప్రయాణం అంటు ఊదరగొట్టి బస్సులు తగ్గించి ఇరవై కిలో మీటర్లప్రయాణానికి గంటల తరబడి వేచి చూసే దుస్థితి తీసుకురావడం ఏమిటని పలువురుఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ఆర్టీసీ అధికారులు సద్దులబతుకమ్మ, దసరా, దీపావళి పండుగ సందర్భంగా తగినన్ని ఆర్టీసీ బస్సులుఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## అధికారుల తప్పిదం . . . ఆందోళలో ఇందిరమ్మ లబ్దిదారులు

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో అధికారుల తప్పిదాలు లబ్దిదారులకు ఆందోళనకు గురి చేస్తుంది. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం నెహ్రూనగర్ లో లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్ళ కోసం దరఖాస్తు చేసుకుని ఇళ్ళ పనులు మొదలుపెట్టారు. దీనిలో భాగంగా మొదటి విడతలో లక్ష రూపాయలు విడుదల చేశారు. అయితే నెహ్రూనగర్ లోని తహసీన్ అనే మహిళ ఇంటి నిర్మాణం చేపట్టి బెస్ మిట్ కు పనులు పూర్తి కావడంతో నగదు జమ కాకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. అధికారుల వద్దకు వెళ్లి ఆరా తీయగా తన పేరుతో ఉన్న మరో మహిళ అకౌంట్ లోకి రావడంతో అధికారుల తప్పిదం బయటపడింది. అలాగే అదే కాలనీకి చెందిన షేక్ సలీంకు సైతం తన పేరుతో ఉన్న మరో వ్యక్తి పేరుపై డబ్బులు జమ కావడంతో ఆందోళనకు గురయ్యారు. అధికారుల తప్పిదంతో లబ్దిదారులకు రావాల్సిన నగదు అదే పేర్లపై ఉన్న వారిపై జమ కావడం పట్ల స్థానిక మాజీ సర్పంచ్ అమానుల్లా జిల్లా కలెక్టర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అమనుల్లా మాట్లాడుతూ అధికారుల తప్పిదాన్ని స్థానికులు కొందరు తనపై నెట్టివేయడాన్ని ఖండించారు.

## పీఆర్టీయూ మోపాల్ మండల అధ్యక్షులుగా కొట్టూర్ దేవదాస్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (నినాదం):** పీఆర్టీయూ మోపాల్ మండల నూతన అధ్యక్షులుగా కొట్టూరు దేవదాస్, ప్రధాన కార్యదర్శిగా ఎం. రాజశేఖర్, మహిళ ఉపాధ్యక్షురాలుగా నీరజ లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. గురువారం జరిగిన ఎన్నికల్లో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగోనీ కిషన్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ గౌడ్ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కొట్టూరు దేవదాస్ మాట్లాడుతూ మోపాల్ మండల ఉపాధ్యాయుల సమస్యలపై తన వంతు పాత్ర పోషిస్తానని, అలాగే మండలంలో పీఆర్టీయూ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునితో పాటు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిని మోపాల్ మండల, జిల్లా ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## రక్తక్యాన్సర్‌తో ప్రాణానికి ముప్పు ఉండదు

### -వైద్యం పై అవగాహనతో వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చు

### -యశోద హాస్పిటల్ సీనియర్ వైద్యులు గణేష్ ఎస్ జైషేత్వార్ వెల్లడి




**నిజామాబాద్ ప్రతినిధి , సెప్టెంబర్18 (నినాదం):**
రక్త క్యాన్సర్ వల్ల ప్రాణానికి ఎలాంటి ముప్పు ఉండదని ప్రముఖ వైద్య నిపుణులు వెల్లడించారు. ఇటీవల కాలంలో ప్రజల్లో రక్త క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు ఎక్కువయ్యారని 2025 సంవత్సరంలో ఈ క్యాన్సర్ తో బాధపడే బ్లడ్ డిసార్డర్ బోన్ మారో ఫాస్ట్ ప్లాంట్ సక్సెస్ రేట్లు 80శాతం నుండి 90శాతం కు మించిపోయాయని హైదరాబాద్ యశోద హైటెక్ సిటీ కి చెందిన ప్రముఖ వైద్యులు గణేష్ ఎస్ జైషేత్వార్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన రక్త క్యాన్సర్ దాని నియంత్రణకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ లోని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్లో రక్త క్యాన్సర్, బ్లడ్ డిజాస్టర్ లపై విజయం సాధిస్తున్నామన్నారు. బ్లడ్ క్యాన్సర్ రుగ్మతలు పూర్తిగా నయం చేయడమే కాకుండా ఈ చికిత్స ద్వారా సాధారణ రోగుల ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ బ్లడ్ క్యాన్సర్ ను ద్రవ క్యాన్సర్ అనే పేరుతో కూడా పిలవబడడం జరుగుతుందన్నారు. ఇందులో లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా వంటి వివిధ రకాల క్యాన్సర్లు ఉన్నాయని ఆయన వివరించారు. భారత దేశంలోని తెలంగాణా రాష్ట్రం లో బ్లడ్ క్యాన్సర్ తో బాధపడే వారు పెరుగుతూనే ఉన్నారని దీనికి కారణం ఆధునిక నాగరికతతో సహా అనేక కారణాలు ఉన్నాయని అన్నారు. బ్లడ్ క్యాన్సర్ ప్రజల్లో అవగాహన లేకపోవడానికి కారణం ప్రజల్లో చైతన్యం లేకపోవడమేనని ఆయన స్పష్టం చేశారు. బ్లడ్ క్యాన్సర్, బోన్ క్యాన్సర్లలో అనేక రకమైనటువంటి క్యాన్సర్ సమస్యలతో చాలా మంది బాధపడుతున్నారని వారందరికీ శాశ్వత పరిష్కారం కోసం యశోద హైటెక్ సిటీ యాజమాన్యం అండగా నిలుస్తుందన్నారు. ఇలా చాలామంది ప్రాణాలను నిలబెట్టిన ఘనత తమదేన్నారు. అదేవిధంగా తమ ఆసుపత్రిలో పేద ప్రజలకు క్యాన్సర్ తో బాధపడే వారికి కూడా ప్రత్యేక వైద్య సదుపాయాలు, రాయితీ కూడా అందిస్తామన్నారు. దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న వివిధ రకాల క్యాన్సర్లను నియంత్రించేనేందుకు యశోద హాస్పిటల్లో వైద్యం అందుబాటులో ఉందని ఆయన వెల్లడించారు. క్యాన్సర్ నియంత్రణకు కీమోథెరపీ ప్రమేయం లేకుండా వైద్యం అందించే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో యశోద హాస్పిటల్ పిఆర్ఓ మధు,, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలకి మూడు రోజులు సెలవు

**దమ్మపేట, సెప్టెంబర్ 18(నినాదం):** గత వారంలో అధిక వర్షాల కారణంగా అశ్వారావుపేట, అప్పారావుపేట ఫ్యాక్టరీలకు నిరంతరం గెలలు అధికంగా వస్తున్న తరుణంలో ఈ నెల 19 నుండి 21 వరకు ఫ్యాక్టరీలకు సెలవు ప్రకటించడం జరిగిందని ఫ్యాక్టరీ మేనజర్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో రైతు సోదరులు సహకరించి సోమవారం నుంచి యధావిధిగా రెండు ఫ్యాక్టరీలకు గెలలు సరఫరా చేయాలని కోరారు.